వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 9 ఆగష్టు 2023



## కలెక్టర్‌ను కలిసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల

కరీంనగర్ ఆగష్టు 08(వాయిస్ టుడే )కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డి.గోపిని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, రాష్ట్ర నాయకులు గజ్జల ఆనందరావు, సుద్దాల లక్ష్మణ్, గోమ శంకర్, జిల్లా నాయకులు నేరెళ్ల మహేందర్, గండి గణేష్, సిరిసిల్ల నరసయ్య, కాసారం కిరణ్, ఎర్రోళ్ల ప్రశాంత్, మానాల నారాయణ, కేశవేణి రవీందర్ యాదవ్ తదితరులున్నారు.



## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

అశ్వాపురం, ఆగస్టు 8 : (వాయిస్ టుడే న్యూస్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మొద్దుశెట్టి వెంకన్న కుమారుడు రఘు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ముస్లిం మైనారిటీల సంక్షేమ సమితి నాయకులు మంగళవారం వెంకన్న ఇంటికి వెళ్లి రఘు ను పరామర్శించారు. అనంతరం ముస్లిం మైనారిటీల సంక్షేమ సమితి తరపున రూ 5000 లను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలొ ముస్లిం మైనారిటీల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యకూబ్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా, అశ్వాపురం మండలం అధ్యక్షులు షేక్ సత్తార్, ఆర్గానిజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ అజీజ్, మైనారిటీ సీనియర్ సభ్యులు షేక్ మునీర్, షేక్ నజీమ్, షేక్ జుబేద్ పాషా, సయ్యద్ యాఖుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం

గంభీరావుపేట ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం మరియు వీ వీ ప్యాట్ సంచార ప్రదర్శన వాహనం మంగళవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు రావడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటును దుర్వినియోగ పర్చుకోరాదని తెలియజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఏ ఎస్ ఐ రవీందర్ రావు , జూనియర్ అసిస్టెంట్ కే ఆంజనేయులు సీనియర్ అసిస్టెంట్ ఎం శంకరయ్య గంభీరావుపేట ఆర్ ఐ , మరియు కే. మంజుల, జి భాగ్య ,ఎం రాజమణి, పద్మ, మమత, భవిత సంజీవి, ఓటర్లు మాడవేణి లక్ష్మి పాల్గొన్నారు



## పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి: ఎంపీడీవో సురేష్ బాబు

ముధోల్, ఆగస్ట్.8(వాయిస్ టుడే) గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులను ముధోల్ ఎంపీడీవో సురేష్ బాబు ఆదేశించారు. మంగళవారం ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామపంచాయతీ పరిధిలోని సరస్వతి నగర్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి తొట్టెలో బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేసి నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా గ్రామాల్లో మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచందర్ పంచాయతీ కార్యదర్శి సలావుద్దీన్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# పి ఆర్ సి కమిటీ ని నియమించాలి.. సిపిఎస్‌ను రద్దు చేయాలి

### USPC కూసుమంచి మండల నాయకుల డిమాండ్



కూసుమంచి, ఆగస్టు : పి ఆర్ సి కమిటీని నియమించాలని, సిపిఎస్ కమిటిని రద్దు చేయాలని, పి ఆర్ సి గడువు ముగిసినందున వెంటనే పి ఆర్ సి కమిటీని నియమించి,జులై 01 నుండి ఐ ఆర్ రిలీఫ్ ప్రకటించాలని,కూసుమంచి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు ఎస్ పి సి నాయకులు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జెడ్ పి హెచ్ ఎస్.జీళ్ళచెరువు స్కూల్ నందు జరుగుతున్న ఎస్ ఎల్ ఎన్ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చాలామంది ఉపాధ్యాయులు కొత్త పెన్షన్ విధానం తో తీవ్రంగా నష్టపోతున్నారని, సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. అలాగే జాతీయ విద్యావిధానం కూడా చాలా లోపభూయిష్టంగా ఉందని దానికి కూడా మార్పులు చేసి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి కృషిచేసే విద్యా విధానాన్ని రూపొందించాలని వారు తెలియజేసారు. పెండింగ్ లో వున్న డి ఏ లను విడుదలచేయాలనీ, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ కల్పించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికిగాను ఆగస్టు 12 న ఖమ్మం జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా మరియు సెప్టెంబర్ 1 న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మహా ధర్నా ను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు మండవ.నర్సయ్య, గందసిరి.మల్లయ్య రవికిరణ్,రామకోటి, సుభాషిణి, రాధికారాణి,స్వరూప, పుల్లయ్య, నాగలక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం గడువు పెంచాలి

### నిరంతరంగ ఈ ప్రక్రియ కొనసాగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల అంబేద్కర్



మేడిపల్లి, ఆగస్ట్ 08 ( వాయిస్ టుడే ) : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తు ఈ నెల 10 వ తేదీ వరకే ఇవ్వడం సరికాదు,గడువు పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ ద్వార డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రం లో లక్షల మంది నిరుపేదలు సరైన గూడు లేక ఎండకు వానలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చినాక రాష్ట్రం లో ప్రతి పేద వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టిస్తామని చెప్పి 10 సంవత్సరాలు గడిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 4 శాతం ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చి చేతులు దులుపుకొని. ఇప్పుడు గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టి నాలుగు రోజులు గడువు ఇవ్వడం సిగ్గు చేటని అన్నారు. నిజంగా ప్రభుత్వానికీ చిత్త శుద్ధి ఉంటే ఇళ్ళు లేని ప్రతి పేదవారు ఇళ్ళు నిర్మించుకునేందుకు నిరంతర ప్రక్రియ గా ఈ పథకాన్ని కొనసాగించాలని బీఎస్పీ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ప్రజల ఆరోగ్యాలను పాడు చేసే లిక్కర్ నోటిఫికేషన్ ను 15 రోజులు గడువు ఇచ్చి ఇళ్ళు కట్టుకునేందుకు 4 లోజుల సమయమా..మీరు ఇచ్చిన నాలుగు రోజుల గడువులో క్యాస్ట్, ఇన్కాం సర్టిఫికెట్ తెచ్చుకోవడానికి వారం సమయం పడుతుందని మరి నాలుగు రోజులు గడువు ఇచ్చి ఈ విధంగా ప్రభుత్వం వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంలో ఆలోచించి గృహలక్ష్మి పథకం నిరంతరంగా కొనసాగేలా మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు.

## కులం ఆదాయం లేకున్నా గృహలక్ష్మి పథకానికి మిగతా డాక్యుమెంట్ల తో దరఖాస్తు చేయండిబీ ఎంపీపీ బాలాజీ రావు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు:8(వాయిస్ టుడే) గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు కులం ఆదాయం సర్టిఫికెట్ల కోసం పడిగాడ్పులు కాయవలసిన అవసరం లేదని విచారణ కోసం ఇంకా సమయం ఉన్నందున ఇప్పుడు మీ దగ్గర ఉన్నటువంటి డాక్యుమెంట్లు జతపరిచి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు సూచించారు సమయం తక్కువగా ఉన్నందున మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు మంజూరు చేసి ఇల్లు నిర్మాణం చేసే బాధ్యతను తీసుకుంటుందని బాలాజీ రావు పేర్కొన్నారు.

## మంత్రి పువాడకు సత్కరించిన శ్రీనివాస్ మాదిగ



ఖమ్మం : మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర, జిల్లా నాయకులు దళిత రత్న అవార్డ్ గ్రహీత కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువాడ అజయ్ కుమార్ ను కలిసి పుష్పం గుచం అందించి, శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో మున్నేరు ప్రవహిక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు వర్షాలు కారణంగా కోల్పోకుండా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ని ఒప్పించి మున్నేరు రెండు వైపులా కాంక్రీట్ వాళ్లు నిర్మించుటకు ప్రభుత్వంతో అసెంబ్లీలో మాట్లాడి 150 కోట్లు శాంక్షన్ చేయించారని ప్రజల జీవనోపాధికి ఆటంకం జరగ కుండా కాంక్రీట్ వాళ్లు నిర్మించుటకు కృషిచేసిన ముఖ్యమంత్రి చే బడ్జెట్ తీర్మానం చేసి కాంక్రీట్ వాలు నిర్మించటం కోసం మంత్రి పువ్వాడ కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి సగృత్తి కోటేశ్వర మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ యువసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జేర్రిపోతుల నరేష్ మాదిగ ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి బంక వెంకన్న మాదిగ ఖమ్మం నగర అధ్యక్షులు కలకోటి నాగేశ్వరరావు మాదిగ జిల్లా నాయకులు నంద్రు వెంకన్న మాదిగ దొంగల సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## పొంగులేటికి పదవిపై మైనార్టీల హర్షం

### - క్యాంపు కార్యాలయంలో ఘన సన్మానం




ఖమ్మం: తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమితులై ఇటీవలె బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాభాయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పొంగులేటికి పదవి రావటం హర్షనీయం అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఖమ్మం లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలోని పలు డివిజన్లకు చెందిన మైనారిటీ నాయకులు యాకుబ్ భాయ్, నసీముద్దిన్, ఇసూబ్ ఖురేషి, గఫూర్, హైదర్ అలీ, మహ్మద్ అలీ, సర్వర్, సాద్, ఇర్ఫాన్, అప్జలుద్దీన్, అజీజ్, అంజద్ తదితరులున్నారు.

## గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోండి

### పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి





కూసుమంచి, ఆగస్టు 8: గృహలక్ష్మీ పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఈనెల 10 లోగా మీ యొక్క దరఖాస్తులను తాసిల్దార్ ఆఫీస్ నందు దరఖాస్తు చేసుకోవాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.స్వంత స్థలం ఉండి,ఇళ్ళు లేని నిరుపేదలు ఈ గృహలక్ష్మీ పథకానికి అర్హులు.తప్పనిసరిగా జత చేయాల్సినవి ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,రేషన్ కార్డు,భూమి పత్రాలు,లబ్ధిదారుడి ఫొటో. వెంటనే దరఖాస్తు చేసుకోండి సొంతింటి కల నిజం చేసుకోండి ఎమ్మెల్యే పిలుపుమేరకు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో లబ్ధిదారులు భారీ సంఖ్యలో తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పిస్తున్నారు. వీటికోసం తాసిల్దార్ ఆఫీస్ లో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశారు.



## బడి పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ

కూసుమంచి ఆగస్టు 8: కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో వివిధ కారణాలతో చనిపోయిన వారికి చేయత అందించిన, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ, కందాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి మరియు స్కూళ్లలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి. మండలజడ్పీ చైర్మన్ ఇంటూరి బేబీ శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మండలప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, మండల సోషల్ మీడియా అధ్యక్షులు వద్యా బాలకృష్ణ, కోటి జాదవ్,గ్రామ సర్పంచు మందడి పద్మ వెంకటరెడ్డి,గ్రామ ఉపసర్పంచి పడిశాల వెంకటమ్మ, మైసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బకతట్ల ఉపేందర్, గ్రామం సెక్రెటరీ శ్రీరాముల రాము, మాజీ ఎంపీటీసీ నవిలే కొమరయ్య, మాజీ సర్పంచ్ పడిశాల గోపి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు నాగేందర్ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల



కూసుమంచి , ఆగస్ట్ 8: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళ వారం మండలంలో పర్య టించారు. పర్యటనలో భాగంగా ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన నవోదయ విద్యార్థి దుర్గా నాగేందర్ కుటుంబాన్ని పరా మర్శించి, నాగేందర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలుళ్ళర్పించారు. వారి వెంట కూసుమంచి ఎంపిటిసి మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి కుమార్, సుధాకర్ రెడ్డి, జుకూరి గోపాల్ రావు, బారి వీరభద్రం, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి గుండా దామోదర్ రెడ్డి, అర్వపల్లి జనార్ధన్ తదితరులు ఉన్నారు.